




ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
30-3-2026
వెల : రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 1
సంచిక : 209

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


# కార్యకర్తలను దూరం పెట్టే నేతలు మాకొద్దు



- కష్టపడేవారిని గుర్తించే బాధ్యత లోకేశ్‌దే
- అమరావతి దేవతల రాజధాని.. అది కొందరు రాక్షసులకు ఇష్టం లేదు
- ఇక మూడు ముక్కలాటకు తావులేదు
- ఆర్థికంగా ఇబ్బందులున్నా కార్యకర్తలు కాలర్ ఎగరేసేలా పాలన అందిస్తున్నాం
- చేస్తున్న మంచిని ప్రతి ఒక్కరికీ వివరించాలి
- ప్రతి ఎన్నికల్లో కూటమి గెలవాలి

అమరావతి,: పార్టీ కోసం పని చేసే వాళ్లకే పదవులు ఇస్తామని, పార్టీ బలోపేతానికి కృషి చేసిన వాళ్లకే ప్రజాప్రతినిధులుగా అవకాశం కల్పిస్తామని టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. కార్యకర్తలను దూరం పెట్టే నేతలను తానూ దూరం పెడతానన్నారు. కార్యకర్తలను పట్టించుకోని నేతలు తనకు అవసరం లేదని తేల్చిచెప్పారు. టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన సభలో ఆయన మాట్లాడారు. కార్యకర్తలు క్రమశిక్షణతో పని చేసి పార్టీని బలోపేతం చేయాలన్నారు. కష్టపడే కార్యకర్తలను, నేతలను గుర్తించే బాధ్యత లోకేశ్‌దేనని చెప్పారు. తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు అందరికీ ఆదర్శంగా ఉండాలన్నారు. వ్యక్తిగత ప్రవర్తన మొదలుకొని ప్రతి అంశంలో టీడీపీ బ్రాండ్ నిలిపేలా వ్యవహరించాలని సూచించారు. ప్రజలతో మమేకం కావాలని.. సమస్యలు పరిష్కరించాలని దిశానిర్దేశం చేశారు. కార్యకర్తల వల్లే మనం ఇక్కడ ఉన్నామని గుర్తుపెట్టుకోవాలి. పార్టీ గుర్తుపై ఎమ్మెల్యేలు, మంత్రులైన వాళ్లు దీనిని బాగా అర్థం చేసుకోవాలి. ప్రతి ఒక్కరూ పార్టీ సిద్ధాంతాలకు, విధానాలకు క్రమశిక్షణకు కట్టుబడి ఉండాలి. 2024 ఎన్నికల్లో బీజేపీ, జనసేనతో

మిగతా 2లో



## కన్నవారిని నిర్లక్ష్యం చేసే కొడుకులను బహిష్కరించాలి

### తల్లిదండ్రుల సంరక్షణ బిల్లుకు అసెంబ్లీ ఏకగ్రీవ ఆమోదం

- తల్లిదండ్రుల పట్ల భక్తి లేనివారికి భయం కలిగించేందుకే ఈ చట్టం
- ఫిర్యాదులపై చర్యలకు చట్టపరిధిలో ప్రత్యేక యంత్రాంగం
- వృద్ధుల గౌరవ జీవనానికి ఈ చట్టం ఒక మార్గం: మంత్రి అడ్లూరి
- క్రీడల్లో రాణించినా విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు భరోసా: రేవంత్

2లో



## పొంగులేటి రాజీనామా చేయడం కాదు.. సభకు రాని కేసీఆర్‌తో చేయించండి

- వారి మంత్రివర్గంలో నలుగురూ రావులే
- మా ప్రభుత్వంలో దళితులు, గిరిజనులు
- హరీశ్ తమ్ముడు, బావమరిది బాలానగర్ భూదందాపై హౌస్ కమిటీ వేద్దామా?
- ఎథిక్స్ కమిటీని నియమించి కౌశిక్‌రెడ్డి తీరుపై నిర్ణయం తీసుకోవాలి: సీఎం రేవంత్

# పశ్చిమాసియాకు ఖాళీ ట్యాంకర్లు!

### చమురు, గ్యాస్ కోసం పంపిస్తున్న భారత్

న్యూఢిల్లీ, మార్చి 29: హోర్ముజ్ జలసంధిని ఇరాన్ దిగ్బంధించడంతో ప్రస్తుతం 20 వరకు భారత చమురు, గ్యాస్ నౌకలు సముద్రంలో నిలిచిపోయాయి. మరోపక్క ఇరాన్, అమెరికా–ఇజ్రాయెల్ మధ్య తీవ్ర స్థాయిలో డ్రోన్లు,క్షిపణుల యుద్ధం జరుగుతోంది. ఈ పరిస్థితుల్లో చమురు, గ్యాస్ రీఫిల్ కోసం భారత్ పశ్చిమాసియాకు




మిగతా 2లో



## క్రిమినల్స్‌ను గుర్తుంచుకోండి

- నేటి నుంచి యూఎస్ వీసా నిబంధనలు మరింత కఠినం
- అమెరికా నేవీ అధికారుల ఫొటోలు విడుదల

## తిరుమలలో శ్రీవారి సర్వదర్శనానికి 8 గంటల సమయం



2లో



2లో

## ప్రజలంతా ఐక్యంగా ఉండాలి

- నేటి నుంచి యూఎస్ వీసా నిబంధనలు మరింత కఠినం
- 'మన్‌కీ బాత్'లో ప్రధాని మోదీ



## కూటమి స్ఫూర్తిని మరింత బలోపేతం చేద్దాం

### టీడీపీ శ్రేణులకు పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు

తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జనసేనాని, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆ పార్టీకి, నాయకులకు, కార్యకర్తలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుతో పాటు పార్టీ శ్రేణులందరికీ ఆయన తన అభినందనలు తెలిపారు. రాష్ట్రాభివృద్ధికి కూటమి ఐక్యత అత్యంత కీలకమని, ఈ స్ఫూర్తిని మరింత బలోపేతం చేద్దామని ఆయన పిలుపునిచ్చారు. దివంగత నందమూరి తారక రామారావు 'తెలుగువారి ఆత్మ గౌరవం' అనే నినాదంతో స్థాపించిన తెలుగుదేశం పార్టీ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఒక చారిత్రాత్మక సంచలనం సృష్టించిందని

మిగతా 2లో

# కేసీఆర్ అసెంబ్లీకి రానిది దళితుడు స్పీకర్‌గా ఉన్నందుకే..

హైదరాబాద్, పతిపక్ష నేత కేసీఆర్‌కు దళితులంటే చిన్నచూపు ఉందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శాసనసభ స్పీకర్‌గా దళితుడు ఉన్నందుకే కేసీఆర్ అసెంబ్లీకి రావడంలేదని ఆరోపించారు. దళిత స్పీకర్ పైన కూర్చుంటే.. దొరబిడ్డనైన తాను కింద కూర్చోవడం ఏమిటని, ఎదుట నిలబడి మాట్లాడేందుకు మైక్ ఇవ్వమని అడగాలా? అని కేసీఆర్ భావిస్తున్నారని తెలిపారు. దళిత స్పీకర్ సభను సమర్థంగా నడపలేరని చెప్పేందుకు రాజకీయ కుట్రలో భాగంగా బీఆర్ఎస్ సభ్యులు నిరసన చేపట్టారని ధ్వజమెత్తారు. కేటీఆర్, హరీశ్ కలిసి అసెంబ్లీ సజావుగా నడవకుండా చేస్తున్నారని మండిపడ్డారు. బడ్జెట్‌పై చర్చలో భాగంగా ఆదివారం శాసనసభలో సీఎం మాట్లాడారు. తెలంగాణ సాధిస్తే.. దళితుడిని తొలి ముఖ్యమంత్రిగా చేస్తానని కేసీఆర్ చెప్పారని, దీంతో జి.వివేక్, కడియం శ్రీహరి, విజయ రామారావు, ఎవరో ఒకరు సీఎం అవుతారని భావించామని అన్నారు. వికారాబాద్‌కు చెందిన చంద్రశేఖర్‌ను సీఎంను చేస్తానని నమ్మించారని చెప్పారు. కానీ, రాష్ట్రం ఏర్పడ్డాక.. దళితులకు పరిపాలన చేతకాదని, తెలంగాణలో ఎన్నో సమస్యలు ఉన్నాయని, వాటన్నింటినీ పరిష్కరించాలంటే దొర మాత్రమే ముఖ్యమంత్రి కావాలని కేసీఆర్ అన్నారని తెలిపారు. దళితుడు సీఎం కావడానికి వీల్లేదంటూ అత్యంత అవమానకరంగా నట్టేట ముంచారని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలోనూ దళిత వర్గాలకు తగిన ప్రాధాన్యం కల్పించలేదని విమర్శించారు. దళిత వర్గానికి చెందిన భట్టివిక్రమార్క ప్రతిపక్ష నాయకుడిగా ఉంటే కేసీఆర్ ఓర్వలేకపోయారని సీఎం రేవంత్ అన్నారు. వివక్ష ప్రదర్శించి కాంగ్రెస్‌కు చెందిన 15 మంది ఎమ్మెల్యేలను బీఆర్ఎస్‌లో చేర్చుకున్నారని తెలిపారు. తద్వారా భట్టిని ప్రతిపక్ష నేతగా తొలగించి పైశాచికానందం పొందారని మండిపడ్డారు. ఎన్ని అవమానాలు ఎదురైనా, సభలోకి రానివ్వకపోయినా ఎదుర్కొని.. భట్టివిక్రమార్క పాదయాత్ర చేపట్టి ప్రజా జీవితంలో రాణించారని చెప్పారు.

## కూటమి స్ఫూర్తిని మరింత బలోపేతం చేద్దాం

పవన్ కల్యాణ్ గుర్తు చేసుకున్నారు. నాలుగు దశాబ్దాలుగా ప్రజాక్షేత్రంలో బలంగా నిలబడటం వెనుక గొప్ప పోరాట చరిత్ర ఉందని అన్నారు. పార్టీ ప్రస్థానంలో ఎదురైన ఎన్నో క్లిష్ట పరిస్థితులను, ఒడిదుడుకులను చంద్రబాబు తన అపారమైన రాజకీయ అనుభవంతో అధిగమించారని కొనియాడారు. ఆయన నాయకత్వ పటిమ పార్టీ శ్రేణుల్లో స్థైర్యాన్ని నింపిందని ప్రశంసించారు. రాజకీయ లక్ష్యాలతో పాటు రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే అజెండాగా చంద్రబాబు పార్టీని ముందుకు నడిపించిన తీరు స్ఫూర్తిదాయకమని పవన్ పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాల అభివృద్ధిలోనూ, ప్రజా సమస్యలపై పోరాడటంలోనూ చంద్రబాబు తనదైన ముద్ర వేశారని అన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కూటమి ఐక్యతతోనే సాధ్యమని స్పష్టం చేసిన పవన్ కల్యాణ్, ఈ ఐక్యతను, స్నేహబంధాన్ని మరింత పటిష్ఠం చేసుకుంటూ ముందుకు సాగుదామని తన ప్రకటనలో పిలుపునిచ్చారు.

## పశ్చిమాసియాకు ఖాళీ ట్యాంకర్లు!

ఖాళీ ట్యాంకర్లు పంపుతుండడం గమనార్హం. ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్‌తోపాటు సౌదీ యువరాజు మహ్మద్ సల్మాన్, కువైత్, ఖతార్, ఒమాన్ దేశాధినేతలతో ప్రధాని మోదీ నిరంతరం చర్చలు జరుపుతూ.. భారత్‌కు చమురు, గ్యాస్ సరఫరా సజావుగా సాగేలా సహకరించాలని కోరుతున్నారు. ఇప్పటికి 4ఎల్‌పీజీ, 2 చమురు నౌకలు విజయవంతంగా హోర్ముజ్ దాటాయి. వీటిలో ఐదు భారత రేవులకు చేరుకున్నాయి. మరొకటి 'పైన్ గ్యాస్' 47 వేల టన్నుల ఎల్‌పీజీతో భారత సముద్ర జలాల్లోకి ప్రవేశించింది. ఏప్రిల్ 2నాటికి ఒడిసాలోని ధామ్రా పోర్టుకు చేరుకోనుంది. ఇంకో ఐదు చమురు నౌకలకు హోర్ముజ్ గుండా క్లియరెన్సు ఇవ్వాలని ఇరాన్ నాయకత్వంతో భారత్ సంప్రదింపులు జరుపుతోంది. వీటిలో ఎల్‌పీజీ లోడ్లు ఉన్న జగ్ విక్రమ్, గ్రీన్ ఆషా, గ్రీన్ శాన్వి.. రస్ అల్ ఖైమా(యూఏఈ)లోని మీనా సఖ్ రేవులో లంగరు వేసి ఉన్నాయి.

## తిరుమలలో శ్రీవారి సర్వదర్శనానికి 8 గంటల సమయం

తిరుమల శ్రీవారి దర్శనానికి నిన్న భక్తులు పోటెత్తారు. వారాంతం కావడంతో కొండపై భక్తుల రద్దీ అధికంగా ఉంది. శనివారం (మార్చి 28) ఒక్కరోజే 82,040 మంది భక్తులు శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నట్లు అధికారులు తెలిపారు. భక్తులు భక్తిశ్రద్ధలతో సమర్పించిన కానుకల ద్వారా శ్రీవారి హుండీ ఆదాయం రూ. 3.18 కోట్లుగా నమోదైంది. అలాగే, 31,606 మంది భక్తులు స్వామివారికి తలనీలాలు సమర్పించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. ప్రస్తుతం వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని 26 కంపార్ట్‌మెంట్లు పూర్తిగా నిండిపోయాయి. సర్వదర్శనం టోకెన్లు లేని భక్తులకు స్వామివారి దర్శనానికి సుమారు 8 గంటల సమయం పడుతుందని అంచనా.

## క్రిమినల్స్‌ను గుర్తుంచుకోండి

న్యూఢిల్లీ, మార్చి 29: మినాబ్‌లోని పాఠశాలపై క్షిపణులతో దాడి జరిపి దాదాపు 175 మంది మృతిచెందడానికి ఇద్దరు అమెరికా నేవీ అధికారులే బాధ్యులని ఇరాన్ బహిరంగంగా ఆరోపించింది. అమెరికా యుద్ధ నౌక యూఎస్ఎస్ స్ప్రుయాన్స్ కమాండింగ్ ఆఫీసర్ లీ ఆర్ టేట్‌తో పాటు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జెఫ్రీ ఈ యార్క్ ఫొటోలను భారత్, దక్షిణాఫ్రికా, నైజీరియాల్లోని ఇరాన్ రాయబార కార్యాలయాలు 'ఎక్స్'లో విడుదల చేశాయి. "ఈ ఇద్దరు క్రిమినల్స్‌ను గుర్తుంచుకోండి. మినాబ్‌లోని బాలికల పాఠశాలపై తొమహాక్ క్షిపణిని మూడుసార్లు ప్రయోగించడానికి వీరు అనుమతి ఇచ్చారు. అభం శుభం తెలియని 168మంది చిన్నారులు మరణించడానికి కారకులయ్యారు" అని అధికారులు ఆరోపించారు. తమ చర్యలను వీరు ఎలా సమర్థించుకుంటారని నిలదీశారు.

## పొంగులేటి రాజీనామా చేయడం కాదు.. సభకు రాని కేసీఆర్‌తో చేయించండి

ప్రతిపక్ష నేత కేసీఆర్‌కు దళితులంటే చిన్నచూపు ఉందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శాసనసభ స్పీకర్‌గా దళితుడు ఉన్నందుకే కేసీఆర్ అసెంబ్లీకి రావడంలేదని ఆరోపించారు. దళిత స్పీకర్ పైన కూర్చుంటే.. దొరబిడ్డనైన తాను కింద కూర్చోవడం ఏమిటని, ఎదుట నిలబడి మాట్లాడేందుకు మైక్ ఇవ్వమని అడగాలా? అని కేసీఆర్ భావిస్తున్నారని తెలిపారు. దళిత స్పీకర్ సభను సమర్థంగా నడపలేరని చెప్పేందుకు రాజకీయ కుట్రలో భాగంగా బీఆర్ఎస్ సభ్యులు నిరసన చేపట్టారని ధ్వజమెత్తారు. కేటీఆర్, హరీశ్ కలిసి అసెంబ్లీ సజావుగా నడవకుండా చేస్తున్నారని మండిపడ్డారు. బడ్జెట్‌పై చర్చలో భాగంగా ఆదివారం శాసనసభలో సీఎం మాట్లాడారు. తెలంగాణ సాధిస్తే.. దళితుడిని తొలి ముఖ్యమంత్రిగా చేస్తానని కేసీఆర్ చెప్పారని, దీంతో జి.వివేక్, కడియం శ్రీహరి, విజయ రామారావు, ఎవరో ఒకరు సీఎం అవుతారని భావించామని అన్నారు.

# కన్నవారిని నిర్లక్ష్యం చేసే కొడుకులను బహిష్కరించాలి



కుటుంబ వ్యవస్థను బలోపేతం చేసి, వృద్ధ తల్లిదండ్రుల సంరక్షణకు చట్టబద్ధమైనభరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'తెలంగాణ ఉద్యోగుల తల్లిదండ్రుల పోషణ, జవాబుదారీతనం, పర్యవేక్షణ చట్టం-2026' బిల్లును రాష్ట్ర శాసనసభ ఆదివారం ఆమోదించింది. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ప్రవేశపెట్టిన ఈ బిల్లుకు సభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా తల్లిదండ్రుల సంరక్షణపై సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భావోద్వేగంతో మాట్లాడారు. పురాణ కాలపు శ్రవణ కుమారుడి మాతృ, పితృభక్తిని గుర్తుచేసి.. ఆధునిక కాలపు పారిశ్రామిక వేత్త విజయ్‌పథ్ సింఘానియా విషాద గాథను ఉటంకించి అందరినీ ఆలోచింపజేశారు. 'చూపులేని వృద్ధ తల్లిదండ్రులను కావడిలో కూర్చోబెట్టుకుని భుజాలపై మోస్తూ శ్రవణకుమారుడు పుణ్యక్షేత్ర దర్శనానికి తీసుకువెళ్లాడు. ఒకరోజు సరయూ నదీ తీరంలో తల్లిదండ్రుల దప్పిక తీర్చడానికి శ్రవణుడు నదిలో నుంచి నీళ్లు తీసుకుంటుండగా.. ఏదో క్రూర మృగం అని పొరబడిన దశరథ మహారాజు శబ్దభేది బాణాన్ని ప్రయోగిస్తాడు. ఆ బాణం తగిలి శ్రవణుడు మరణించాడు. పుత్రశోకంతో ఆ వృద్ధ దంపతులు నీవు కూడా పుత్ర వియోగంతోనే మరణిస్తావు అని దశరథుడిని శపిస్తారు' అని సీఎం వివరించారు. తల్లిదండ్రులను ప్రేమించడంలో శ్రవణ కుమారుడిని ఆదర్శంగా తీసుకుంటే ఎలాంటి చట్టాలు అవసరం లేదని అన్నారు. రూ.వేల కోట్ల వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్మించిన రేమండ్స్ కంపెనీ మాజీ అధినేత, పద్మభూషణ్ అవార్డు గ్రహీత విజయ్‌పథ్ సింఘానియా విషాదాంతాన్ని కూడా గుర్తు చేశారు. 'వ్యాపారవేత్తగా విజయవంతమైన సింఘానియా చివరికి కొడుకు చేసిన ద్రోహంతో అనామకుడిగా తనువు చాలించాల్సి వచ్చింది. తన జీవితకాల కష్టార్జితాన్ని పోగుచేసి సుమారు రూ. 1,000 కోట్ల విలువైన కంపెనీని కుమారుడు గౌతమ్ సింఘానియాకు అప్పగిస్తే.. ఆస్తి చేతికి రాగానే కొడుకు తండ్రిని నిర్లక్ష్యం చేశాడు. ముంబైలోని ప్రతిష్ఠాత్మక 'జేకే హౌస్' నుంచి బయటకు వెల్లగొట్టాడు. దీంతో ఆయన ముంబైలో ఒక సాధారణ అద్దె ఇంట్లో నివసిస్తూ.. ఖర్చులకు డబ్బు కోసం కోర్టులను ఆశ్రయించాల్సిన దుర్భర స్థితికి చేరుకున్నారు.

# కార్యకర్తలను దూరం పెట్టే నేతలు మాకొద్దు

పొత్తు పెట్టుకున్నాం. రికార్డులు బద్దలు కొట్టేలా విజయం సాధించాం. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా కార్యకర్తలు కాలర్ ఎగరేసేలా పాలన అందిస్తున్నాం. దేశంలో ఎవరూ ఇవ్వని స్థాయిలో సామాజిక పెన్షన్లు ఇస్తున్నాం. సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశాం. డీఎస్సీ, పోలీసు రిక్రూట్‌మెంట్ ద్వారా ఉద్యోగాలు కల్పించాం. తాజాగా 10 వేల పోస్టులతో జాబ్ క్యాలెండర్ ఇచ్చాం. ఇప్పటికే 6.28 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించాం. విద్యుత్ చార్జీలు పెంచబోమని హామీ ఇచ్చాం. చెప్పినట్లుగా ఒక్క పైసా కూడా పెంచలేదు. పైగా ట్రూ అప్ నుంచి ట్రూ డౌన్ చేశాం. ఈ ఏడాది కూడా కరెంటు చార్జీలు పెంచం. అమరావతిలో మొదట ప్రారంభించిన పనులను 2028 ఆగస్టుకు పూర్తి చేసి ప్రధాని చేతుల మీదుగా ప్రారంభిస్తాం. అమరావతి దేవతల రాజధాని కాబట్టి కొందరు రాక్షసులకు ఇష్టం లేదు. ఇక మూడు ముక్కలాట లేదు. ఒకే రాష్ట్రం.. ఒకే రాజధాని.. అదే అమరావతి. అభివృద్ధి వైకుంఠపాళి కాకూడదు. టీడీపీ బలంగా ఉంటేనే.. రాష్ట్రం బలంగా ఉంటుంది. పార్టీ గెలుపే రాష్ట్రం గెలుపు. పసుపు జెండా నిరంతరం ఎగరాలి. గతం.. వర్తమానం.. భవిష్యత్ టీడీపీవే. పార్టీ పుట్టుక నుంచి నేటి వరకు అన్నీ సంచలనమే తెలుగుదేశం పార్టీ అభివృద్ధి రాజకీయాలు చేస్తోంది. నాయకత్వం పెంపు కోసం నిరంతరం శిక్షణ తరగతులు నిర్వహిస్తున్న ఏకైక పార్టీ మనదే. కార్యకర్తలకు రాజకీయ సాధికారత కల్పిస్తాం. అన్ని పదవుల్లోనూ జనాభా దామాషా పద్ధతిలో అవకాశాలు కల్పిస్తాం. కార్యకర్తలకు ఆర్థిక సాధికారత కల్పిస్తాం. న్యాయబద్ధమైన సంపాదన వచ్చేలా సహకరిస్తాం. తెలుగుదేశం పార్టీ విజయాలనే కాదు సంక్షోభాలను.. సవాళ్లనూ చూసింది. ఎంతోమంది కార్యకర్తలు త్యాగాలు చేశారు. ప్రాణాలు పోగొట్టుకున్నారు. ఆస్తులు కోల్పోయారు. నిద్రలేని రాత్రులు గడిపారు. టీడీపీని ఫినిష్ చేస్తామని ఆలోచన చేసిన వారే ఫినిష్ అయ్యారు. గత ప్రభుత్వ విధ్వంసంపై లోకేశ్ యువగళం పాదయాత్ర చేపడితే దాన్ని కూడా అడ్డుకున్నారు. కార్యకర్తల అండతో అడుగు ముందుకే వేశాడు. నన్ను కూడా జైల్లో పెట్టారు. ఇన్నేళ్ల ప్రస్థానం, నేటి ఈ అధికారం.. అంతా కార్యకర్తల త్యాగాలు, కష్టం వల్లే. వారి సంక్షేమం కోసం ట్రస్టు ద్వారా వేల మందికి ఉచిత విద్య అందిస్తున్నాం. పనిచేసిన వాళ్లకు గుర్తింపు ఉంటుంది. కష్టపడిన వాళ్లకు పదవులు ఇచ్చి ప్రోత్సహిస్తాం. తోట చంద్రయ్య కొడుక్కి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చాం. టీడీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మత్స్యకారులు వినూత్నంగా శుభాకాంక్షలు తెలిపారు. కృష్ణా నదిలో పార్టీ జెండాలతో పడవల ర్యాలీ నిర్వహించారు. బోటింగ్ సొసైటీ ప్రతిని?ధులు ఉండవల్లి, కరకట్ట పాత ఇసుక క్వారీ నుంచి పది భారీ ఇసుక బోట్లు, 20 మరపడవలను పార్టీ జెండాలతో అలంకరించి నదిలో 3 కిలోమీటర్ల మేర మూడు గంటల పాటు ర్యాలీ చేశారు. పడవలపై టీడీపీ జెండాలు రెపరెపలాడాయి. కరకట్ట వెంబడి ప్రయాణించే ప్రయాణికులు, వాహన చోదకులు, స్థానికులు పెద్ద సంఖ్యలో వీక్షిస్తూ వారిని ఉత్సాహపరిచారు. అనంతరం బోట్ల ర్యాలీ ప్రకాశం బ్యారేజి వరకు చేరుకుని తిరిగి పాత ఇసుక క్వారీ వరకు సాగింది. కార్యక్రమంలో సొసైటీ ప్రతినిధులు దేవినేని సదాశివరావు, కేళి వెంకటేశ్వరరావు, మానికొండ ఉదయభాస్కర్, కరుణాకర్, సుబ్బారావు, సురేష్ బాబు, వంశీ, టీడీపీ మండల అధ్యక్షుడు దాసరి కృష్ణ, గాదె బసివిరెడ్డి, నరేంద్ర, పెద్ద సంఖ్యలో టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ హయాంలోనే దోపిడీ

హైదరాబాద్, బీఆర్ఎస్ హయాంలో జరిగిన దోపిడీని ప్రజల ముందు పెట్టేందుకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సన్నద్ధమవుతున్నారు. గత పదేళ్లలో ధరణి, మైనింగ్ పేరుతో జరిగిన అక్రమాలు, వాటి వెనక ఉన్న వ్యక్తుల ప్రమేయాన్ని ఆధారాలతో సహా ప్రజలకు వివరించేందుకు సిద్ధమవుతున్నట్లు మంత్రి సన్నిహితుల వద్ద ప్రస్తావించారు. మౌనం బలహీనత కాదని, పస లేని ఆరోపణలతో బీఆర్ఎస్ తనపై బురదజల్లే ప్రయత్నం చేస్తోందని ఆయన చెప్పినట్లు తెలిసింది. సిరిసిల్ల, సిద్దిపేటలో భూములను కొల్లగొట్టిన బీఆర్ఎస్ పెద్దల బండారం బయటపడుతుందనే కొత్వాల్‌గూడ రాఘవ కన్‌స్ట్రక్షన్స్ అంశాన్ని తెరమీదకు తెచ్చిన తీరును కాంగ్రెస్ ఎమ్మెల్యేల వద్ద మంత్రి ప్రస్తావించినట్లు తెలిసింది. బీఆర్ఎస్ హయాంలోనే 2022-23లో బుద్వేల్‌లో 100 ఎకరాల భూమిని హెచ్ఎండీఏ వేలం వేసిందని, ఆ వంద ఎకరాలను లేఅవుట్ చేసేందుకు ఎన్‌సీసీ కంపెనీకి హెచ్ఎండీఏ పనులు అప్పగించిందని తెలిపారు. ఎన్‌సీసీ కంపెనీ లేఅవుట్ వేసే సమయంలో పెద్ద పెద్ద బండరాళ్లను తొలగించి కొత్వాల్‌గూడలో డంప్ చేసిందని, వృథాగా పడి ఉన్న వాటిని హెచ్ఎండీఏ ద్వారా క్రషింగ్ చేసేందుకు తిరుమల మెటల్ ఇండస్ట్రీ అనుమతి పొందినట్లు పొంగులేటి ప్రస్తావించారని తెలిసింది. ఆ సంస్థ క్రషింగ్ చేసిన మెటీరియల్‌ను రాఘవ కన్‌స్ట్రక్షన్ సంస్థ రోడ్డు పనులకు వినియోగించేదని, ఇందుకోసం రాయల్టీ కింద ప్రభుత్వానికి రూ.2 కోట్లపైగా చెల్లింపులు కూడా జరిగాయని పేర్కొన్నట్లు తెలిసింది. రాయల్టీ కింద 2025 డిసెంబరు 18న రూ.1.52 కోట్లు, మరోసారి రూ.1.22 కోట్లు గనుల శాఖకు చెల్లించినట్లు రాఘవ సంస్థ ప్రతినిధులు ఇచ్చిన వివరాలను కూడా పొంగులేటి కాంగ్రెస్ సభ్యులకు వివరించారని, ఈ విషయంలో ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగా కానీ రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు ఎలాంటి సంబంధం లేదని, విద్యుత్తు బిల్లులు, ఇతర అనుమతులు తిరుమల క్రషర్స్ పేరుతో ఉన్నాయని చెప్పినట్లు సమాచారం.



## ప్రజలంతా ఐక్యంగా ఉండాలి

న్యూఢిల్లీ పశ్చిమాసియా యుద్ధంతో ప్రపంచం మొత్తం అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని.. భారత్‌కు కూడా ఇది సవాళ్ల సమయమేనని ప్రధాని మోదీ తెలిపారు. ఈ సంక్షోభ సమయంలో ప్రజలంగా చేయి చేయి కలిపి ఐకమత్యంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ సంక్షోభాన్ని రాజకీయం చేయొద్దని విపక్షాలను హెచ్చరించారు. ప్రస్తుత సమయంలో స్వార్థపూరిత రాజకీయాలకు తావులేదన్నారు. ఈ మేరకు 'మన్‌కీ బాత్' 132వ ఎపిసోడ్‌లో మోదీ స్పష్టం చేశారు. వదంతులను నమ్మవద్దని ఆయన దేశప్రజలకు విజ్ఞప్తి చేశారు.



ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులపై ప్రభుత్వం నిరంతరాయంగా సమాచారం అందిస్తోందని.. దీనిని మాత్రమే ప్రజలు విశ్వసించాలని, దానికి అనుగుణంగానే వ్యవహరించాలని సూచించారు. గతంలో ఏర్పడిన కరోనా వంటి సంక్షోభాల సమయంలో ప్రజలు ఐక్యంగా ఉండి వాటిని సమర్థవంతంగా ఎదుర్కొన్నారని.. అదేవిధంగా ఇప్పుడు కూడా వ్యవహరించాలని సూచించారు. కోటి మందికిపైగా భారత పౌరులు గల్ఫ్ దేశాల్లో నివసిస్తున్నారని ప్రధాని తెలిపారు. ప్రస్తుత సంక్షోభ సమయంలో వారికి ఆయా దేశాలు అండగా ఉంటున్నాయని.. ఇది చాలా గొప్ప విషయమని అన్నారు. గల్ఫ్ దేశాలకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు పేర్కొన్నారు. ప్రపంచ సంక్షోభ సమయంలో కాంగ్రెస్ రాజకీయాలు చేస్తోందని మోదీ కేరళలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మండిపడ్డారు. పశ్చిమాసియా యుద్ధంపై ఆ పార్టీ ప్రమాదకరమైన వ్యాఖ్యలు చేస్తోందని, అలాంటి ప్రకటనలు గల్ఫ్ దేశాల్లో ఉంటున్న దాదాపు కోటి మంది భారతీయులను ప్రమాదంలో పడేసే అవకాశం ఉందన్నారు. తెలంగాణలోని మంచిర్యాల జిల్లా ముదిగుంట గ్రామం జల సంరక్షణలో దేశానికే ఆదర్శమని మోదీ ప్రశంసించారు. "ముదిగుంటలో 400 కుటుంబాలు సామూహికంగా ఒక నిర్ణయం తీసుకున్నాయి. తమ ఇళ్లలోనే ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకున్నాయి. ఫలితంగా, అక్కడ భూగర్భ జలమట్టం పెరగడమే కాకుండా, కలుషిత నీటి వల్ల వచ్చే వ్యాధులు తగ్గాయి. ఇది నిజమైన ప్రజా ఉద్యమం." అని మోదీ కొనియాడారు. అలాగే, దేశ యువతను బడ్జెట్ రూపకల్పనలో భాగస్వాములను చేసే 'బడ్జెట్ క్వెస్ట్' కార్యక్రమంలో తెలంగాణ యువత ప్రతిభను చాటిందని తెలిపారు. సూర్యాపేటకు చెందిన కోట్ల రఘువీర్ రెడ్డి రైతుల సంక్షేమంపై రాసిన వ్యాసం తనను ఆకట్టుకుందని ప్రశంసించారు. యువత ఆలోచనలే దేశ వికాసానికి ఇంధనమని తెలిపారు.

# మర్రిగూడలో ఘనంగా టిడిపి ఆవిర్భావం దినోత్సవం





మర్రిగూడ మార్చ్ 29 ప్రభాత సూర్య మర్రిగూడ : మర్రిగూడ మండల కేంద్రంలో టిడిపి ఆవిర్భావ దినోత్సవం వేడుకలు మర్రిగూడ టిడిపి మండల అధ్యక్షులు దోమల వెంకన్న యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక పాత బస్టాండ్ లో టిడిపి జెండా ఆవిష్కరణ చేసి ఎన్టీఆర్కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దోమల వెంకన్న మాట్లాడుతూ 1982 మార్చి 29 టిడిపి పార్టీ తెలుగుజాతి ఆత్మగౌరవం కోసం, పేదల కోసం ఆవిర్భవించిందని ఆయన కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తాలూకా వ్యవస్థను రద్దుచేసి మండల వ్యవస్థను ప్రవేశపెట్టిన ఘనత ఎన్.టి.ఆర్ కే దక్కిందని ఆయన అన్నారు. 1994 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ (మిత్ర కూటమితో కలిసి) అత్యధికంగా 246 సీట్లు గెల్చుకుందని కాంగ్రెస్ పార్టీ కేవలం 26 సీట్లు గెలుచుకొని ప్రతిపక్ష పార్టీ హోదాను సైతం కోల్పోయిందని విమర్శించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సంపూర్ణ మద్యపాన నిషేధంను అమలు చేశారని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కార్యదర్శి పుప్పాల యాదయ్య, మండల బిసి సెల్ అధ్యక్షులు కాసాల అంజయ్య,మర్రిగూడ గ్రామ శాఖ అధ్యక్షులు గుణగంటి శ్రీరాములు,ప్రధాన కార్యదర్శి దేవరకొండ సత్తయ్య,ఎస్సి సెల్ మండల అధ్యక్షులు పోలె మల్లయ్య,లెంకలపల్లి గ్రామ శాఖ వరికుప్పల శ్రీనివాస్,ఇందుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు వీరమళ్ళ మల్లేష్ గౌడ్,పిట్టల సత్తయ్య,ఖాసీం పాషా తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాద పాలనకు వ్యతిరేకంగా ఆట పాటలతో ప్రజల్ని చైతన్యపరచాలి

## అరుణోదయ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉదయగిరి






ఆలేరు .మార్చి 29 ప్రభాత సూర్య : దేశంలోని ప్రజల్ని విడదీస్తూ, విద్వేషాలను రెచ్చగొట్టే పాలన చేస్తూ అభివృద్ధిని గాలికొదిలిన మోడీ పాలనకు వ్యతిరేకంగా అరుణోదయ కళాకారులు తమ ఆట పాటలు,వివిధ కళా రూపాల ద్వారా ప్రజల్ని చైతన్యపరచాల్సిన అవసరం ఉందని అరుణోదయ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉదయగిరి అన్నారు. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య యాదాద్రి భువనగిరి జిల్లా 7వ మహాసభ ఆలేరులోని ఫ్రెండ్స్ క్లబ్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయగిరి మాట్లాడుతూ అరుణోదయ సంస్థ ఏర్పడ్డ నాటి నుండి నేటి వరకు ప్రజల కోసం తన ఆట పాటలతో, కళా రూపాల తో ముందుకు సాగుతుందని,సుబ్బారావు, పాణిగ్రాహి,కానూరి వెంకటేశ్వరరావు(తాత), అరుణోదయ రామారావు, వై. వెంకన్న, పల్సా భిక్షం లాంటి అనేక మంది కళాకారులు విప్లవ సాంస్కృతికోద్యమ నిర్మాణం కోసం కళకే అంకితమై పోరాడి అమరులయ్యారని తమ జీవితాన్ని పాటకే అంకితం చేశారని, సినిమా వాళ్ళు, బూర్జువా పార్టీలు ఎన్ని ప్రలోభాలకు గురి చేసినా వేటికీ లొంగకుండా ప్రభుత్వాలు చేస్తున్న ప్రజా వ్యతిరేక పాలనకు, సమాజంలో ఉన్న దోపిడీ పీడనలకు వ్యతిరేకంగా పాటలు రాసి, ఒగ్గు కథలు, బుర్ర కథలు రాస్తూ, వీధి నాటకాలు వేస్తూ ప్రజలను చైతన్య పరిచారని, సారా ఉద్యమాలు, మహిళా పోరాటాలు, విద్యార్థి ఉద్యమాలు,ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్రను పోషించిందని ఇలా ప్రతి పోరాటంలో అప్పటికప్పుడు పాటలు,కళారూపాలతో ప్రజలను చైతన్యం చేశారని అన్నారు. ఇవాళ కళాకారులు, గాయకులు అంటే ఎవరు డబ్బులిస్తే వాళ్ల కోసం పాడేవారు,ఆడేవారుగా మారిపోయారని అన్నారు. కళ కాసుల కోసం కాదని ప్రజల కోసమని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ప్రజలకు విడమరిచి చెప్పిందని అన్నారు. ఈ దేశంలో 11 ఏళ్లుగా అధికారంలో ఉన్న మోడీ బీజేపీ ప్రభుత్వం తమ అబద్ధపు, విద్వేష పూరిత ప్రసంగాలను రాజకీయ సభల నుండి, సోషల్ మీడియా నుండి ఇవాళ సినిమా రంగానికి పాకిందని, ఇవాళ విడుదలయ్యే సినిమాలు ఆర్.ఎస్.ఎస్. వాళ్ళు ఏం చెప్తే అది తీస్తూ, చరిత్రను పక్క దారి పట్టిస్తున్నారని, దేశ అభివృద్ధి వెనక్కి వెళుతున్నా, డాలర్ తో రూపాయి ధర రోజురోజుకూ దిగజారిపోతున్నా, నిరుద్యోగం, పేదరికం పెరుగుతుంటే వీటన్నిటి నుండి ప్రజల్ని పక్కదారి పట్టించడానికి హిందూ ముస్లింలను విభజిస్తూ కాలం వెళ్లదీస్తున్నారని, ఈ ఫాసిస్టు పాలనకు వ్యతిరేకంగా అరుణోదయ కళాకారులు ఆట పాటలతో ప్రజల్ని చైతన్యపరచాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ మహాసభకు హాజరైన సిపిఐ(ఎం-ఎల్)న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్ మాట్లాడుతూ కళాకారులంటే కేవలం జనాల్ని వినోదపరిచే వాళ్ళే కాదని దోపిడీ,పీడనకి వ్యతిరేకంగా జరిగే పోరాటాల్లో ప్రజలను పాల్గొనేలా అరుణోదయ సాంస్కృతికంగా చైతన్యం చేసిందని అన్నారు. అరుణోదయ ఒక లక్ష్యం కోసం పనిచేస్తుందని దేశంలో జనాభాలో ఉన్న మెజారిటీ ప్రజల అశాంతికి,అసమానతలకు కారణమవుతున్న ప్రస్తుత దోపిడీ వ్యవస్థను కూల్చాలంటుందని,దాని స్థానంలో నూతన ప్రజాస్వామిక వ్యవస్థను నిర్మించే దిశగా పనిచేస్తుందని అన్నారు. అధికారంలో వున్న మోడీ ప్రభుత్వం తాను దేశాన్ని పాలిస్తున్న విషయం మర్చిపోయి, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చెప్పినట్టు చేస్తూ దేశ సార్వభౌమాధికారాన్ని తాకట్టు పెడుతుందని,మన దేశ అలీన విధానాన్ని వదిలి ఇవాళ ఇరాన్ మీద అమెరికా ఇజ్రాయెల్ సాగిస్తున్న యుద్ధంలో పరోక్షంగా అమెరికాకు మద్దతు ఇచ్చాడని, ఆయిల్ నిలువలను, వనరులు,సంపదలను దోపిడీ చేయడం కోసం ఇరాన్ మీద ఆధిపత్యాన్ని చలాయించడం కోసం సాగిస్తున్న యుద్ధాలకు మూడవ ప్రపంచ దేశమైన భారత్ ఖండించకపోవడం దుర్మార్గమని, ఏ దేశానికి కూడా మరో దేశం మీద పెత్తనం చేసే హక్కు లేదని, ఇప్పటికైనా ఇరాన్ కి మద్దతుగా మన దేశ వైకరి ప్రకటించాలని డిమాండ్ చేశారు. అరుణోదయ కళాకారులుగా అమెరికా, ఇజ్రాయిల్ ల మూలంగా ప్రపంచ శాంతికి భంగం కలిగించే దుచ్చర్యలపై ప్రజల్ని చైతన్యం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఏ ఐ కే ఎం ఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల భిక్షపతి,జిల్లా అరుణోదయ నాయకుడు ఇక్కిరి సహదేవ్,అరుణోదయ జిల్లా అధ్యక్షులు శికిలం కుమారస్వామి, పి.డి.ఎస్.యూ జిల్లా మాజీ నాయకులు,రిటైర్డు టీచర్ పూల నాగయ్య, కల్లెపు అడివయ్య నాయకులు మారుజోడు సిద్దేశ్వర్, ఎలగందుల సిద్ధులు, ఆర్.ఉదయ్,బేజాడి కుమార్,పి.సుదర్శన్, మోతిలాల్, దార భాస్కర్, మేకల వెంకటేష్, కుమార్, మామిడాల భాను, వడ్డేపల్లి బాలరాజు, నల్ల నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

# తాండూరు రజక కులస్తులపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం: గోపి రజక

### దోబీఘాట్ భూమి ప్రహరీ గోడ కూల్చివేత,
### కబ్జాకు ప్రయత్నం తిప్పికొట్టిన ప్రజాసంఘాలు
### ఎమ్మెల్యే, డిఎస్పీ, మున్సిపల్ చైర్మన్ లతో ఫోన్లో మాట్లాడిన గోపి రజక



తాండూరు, మార్చి 29(ప్రభాత సూర్య): వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో గొల్లచెరువు దగ్గర 45 సం.ల క్రితం సుమారు 2 ఎకరాల భూమిని రజకుల దోబీఘాట్ కోసం కేటాయించడం జరిగింది. గతంలో చుట్టూత ప్రహరీ గోడ నిర్మించడం జరిగింది. 22వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ రాము ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా దోబీఘాట్ ప్రహరీ గోడను కూల్చివేయడమే కాకుండా అడిగిన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.కృష్ణ ,పట్టణ అధ్యక్షులు రాజు లపై దాడి చేసిన విషయం ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు కె.చంద్రయ్య ద్వారా తెలుసుకొని తాండూరు పట్టణానికి తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక , జిల్లా అధ్యక్షులు సిహెచ్ రవీంధర్, జిల్లా ఉపాధ్యక్షులు దౌల్తాబాద్ వెంకటప్ప ఆదివారం చేరుకొని దాడికి గురైన కృష్ణ,రాజులను పరామర్శించడం జరిగింది రజకులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ డిఎస్పీ కి ఫోన్ చేసి కౌన్సిలర్ పై కేసు నమోదు చేయాలని కోరగా కేసు నమోదు చేశామని చెప్పారు. ధోబిఘాట్ ప్రహరీ గోడ విషయమై ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కి, తాండూరు మున్సిపల్ చైర్మన్ పట్లొల్ల నీరజ బాల్ రెడ్డి కి ఫోన్ లో గోపి రజక మాట్లాడగా ప్రహరీ గోడ ఎమ్మెల్యే ఫండ్స్ తో నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వాహిబ్, తాండూరు పట్టణ అధ్యక్షులు మహమ్మద్ సాదిక్ ,సిఐటియు జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షులు బల్ రాం,రజక సంఘం కార్యదర్శి శాంతకుమార్,రజక సంఘం తాండూరు మాజీ అధ్యక్షులు రమేష్,రవి, గౌరవ అధ్యక్షులు కోట్ పల్లి నర్సిములు, సాయిలు, ఉపాధ్యక్షులు సిహెచ్ రవి,పెంటప్ప,బిచ్చప్ప, రాజు,సి.వెంకటయ్య ,సి. శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# పెన్షన్ భవనాన్ని ప్రారంభించిన బత్తుల జయమ్మ దాసు

చౌటుప్పల్, మార్చి 29, ప్రభాత సూర్య : చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని 16వ వార్డులో వార్డు కౌన్సిలర్ బత్తుల జయమ్మ దాసు గౌడ్ ఆదివారం వారి చేతుల మీదుగా పెన్షన్ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వార్డులోని పెన్షన్ దారులు గతంలో పెన్షన్ తీసుకునేందుకు సరైన సౌకర్యం లేక అనేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని వార్డులోని పెన్షన్ దారులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా సౌలభ్యంగా ఉండేందుకు వార్డులో కార్యాలయాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. పెన్షన్ దారులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో 20వ వార్డు కౌన్సిలర్ హన్నుబాయి, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎమ్ డి పాషా, పట్టణ కార్యదర్శి గోశిక కరుణాకర్, తూర్పునూరి మల్లేష్,బండారు నరసింహ, బత్తుల దాసు, గుజ్జుల సురేందర్ రెడ్డి, అత్తర్ పాషా,నిజాముద్దీన్, ఎండి జామీర్, నజీమా, ఆండాలు, మైలారం పద్మ, దబ్బిటి ఉదయ్ గౌడ్, భత్తుల నవీన్, చింతకింది రాకేష్, బండారు విక్రమ్ పాల్గొన్నారు.



# ఘనంగా తెలుగుదేశం పార్టీ 44 ఆవిర్భవ దినోత్సవం వేడుకలు.జండా ఆవిష్కరించిన జడ రాములు యాదవ్

ప్రభాత సూర్య మాడుగులపల్లి( మార్చి 29)ప్రతినిధి : మండల పరిధిలోని తోపుచర్ల గ్రామంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా మండల పార్టీ అధ్యక్షులు షేక్ రసూల్ ఆధ్వర్యంలో నిర్వహించారు అనంతరం ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ పిఎసిఎస్ చైర్మన్ జడ రాములు యాదవ్ టిడిపి మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎండి జానీమియా లు విచ్చేసి జెండా ఆవిష్కరణ నిర్వహించారు అనంతరం మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే సమాజంలో పెను మార్పులు వచ్చాయని పటేల్ పట్వారి వ్యవస్థ రద్దు తో పాటుగా రెండు రూపాయలకే కిలో బియ్యం ఇవ్వడం మహిళలకు ఆస్తిలో సమానపు హక్కు చట్టాన్ని ప్రవేశపెట్టడం అన్ని వర్గాలకు చట్టసభలకు వెళ్లేందుకు అవకాశాలు కల్పించడం లాంటి విప్లవత్వమైనటువంటి మార్పులకు శ్రీకారం చుట్టినటువంటి పార్టీ తెలుగుదేశం ఎన్టీఆర్ అని కొనియాడారు నేటితరం యువత రాజకీయాల్లోకి రావాలని ఎన్టీఆర్ ఆశ స్ఫూర్తి కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు తెలుగు రాష్ట్రాల రాజకీయ చరిత్రలో తెలుగుదేశం పార్టీ ఒక విప్లవత్మక మలుపు తీసుకొచ్చిన పార్టీ సంచనాలకు సంక్షోభావాలను చావు చూసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలిపారు తెలుగువాడి ఆత్మగౌరవం అనే నినాదంతో మహానటుడు నందమూరి తారక రామారావు 1982లో స్థాపించిన ఈ పార్టీ అప్పటి రాజకీయ వ్యవస్థను సవాలు చేసింది ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ఆదిపత్యానికి ప్రత్యామ్నాయంగా ప్రజలు ముందుకు వచ్చింది ఒక ఏడాది కాలంలోపే 1983లోని అధికారంలోకి రావడం టిడిపి చరిత్రలోనే కాక దేశ రాజకీయాల్లో కూడా ఒక మైలురాయి తెలుగు రాజకీయాల్లో ఒక విప్లవ శక్తిగా అవతరించిన పార్టీ టిడిపి ముద్ర వేసుకుంది ప్రజా నమ్మకం ఆత్మగౌరవం అభివృద్ధి ఈ మూడు సూత్రాలతో తన ప్రయాణాన్ని నిర్మించి ఉంది 1982లో నందమూరి తారక రామారావు వేసిన ఈ విత్తనం నేడు ఒక విశాల వృక్షంగా ఎదిగి మళ్లీ అధికారాన్ని అందుకుంది తెలుగువాడి ఆత్మగౌరవం అనే నినాదంతో ఎన్టీఆర్ ప్రజల్లో జ్వాలా రగిలించారు 1983 లోనే అధికారం దూసుకెళ్లిన టిడిపి 1984లో సంక్షోభం ఎదురైన కుదుపులు పార్టీని కదిలించిన ప్రజలు తీర్పు టిడిపిని తిరిగి సింహాసనంపై కూర్చోబెట్టింది ప్రజలే మా బలం వారి విశ్వాసమే మా విజయం నారా చంద్రబాబు నాయుడు తెలుగు వాడి గౌరవం కోసం ఈ పార్టీ పుట్టింది అని తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షుడు మామిడి నాగయ్య మండల పార్టీ కార్యదర్శి బంటు అంజయ్య గ్రామస్తులు పిట్టల అనిల్ వేముల కాశయ్య వల్లపు దాస్ వెంకన్న వెంకట్రెడ్డి షేక్ రహీం మక్బూల్ మక్తుమ్ తదితరులు పాల్గొన్నారు



# వాలిడేషన్ చట్టాన్ని రద్దు చేయాలని ప్రధాన మంత్రికి విజ్ఞప్తి

పటాన్చెరు, మార్చి 29,ప్రభాత సూర్య : మండలం లోని పార్లమెంట్‌లో బిల్లు ఆమోదం పొందిన అనంతరం వాలిడేషన్ చట్టం తీసుకురాబడింది. ఈ చట్టం ప్రకారం 01-01-2026 తరువాత పదవీ విరమణ చేసిన వారికి మాత్రమే పెన్షన్ పెంపు ప్రయోజనాలు వర్తిస్తాయని నిర్ణయించబడింది. అయితే 31-12-2025 వరకు పదవీ విరమణ చేసిన పెన్షనర్లకు ఎటువంటి పెంపు ప్రయోజనాలు లభించవని స్పష్టమైంది. ఈ విధానం పట్ల పెన్షనర్లలో అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఒకే విధమైన సేవలు చేసిన వారిలో తేదీ ఆధారంగా తేడాలు చూపించడం అన్యాయమని వారు అభిప్రాయ పడుతున్నారు. అందువల్ల ఈ వాలిడేషన్ చట్టాన్ని రద్దు చేసి, అన్ని పెన్షనర్లకు సమానంగా పెన్షన్ పెంపు ప్రయోజనాలు కల్పించాలని ప్రధాన మంత్రికి విజ్ఞప్తి చేశారు. పెన్షనర్ల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని సముచిత నిర్ణయం తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# ఏదులాపురం మున్సిపాలిటీ సమస్యలను పరిష్కరించి ఉద్యోగుల రుణం తీర్చుకుంటా

### ఏదులాపురం మున్సిపల్ చైర్ పర్సన్ అనిత



ఖమ్మం( ప్రభాత సూర్య ప్రతినిధి) : ఏదులపురం మున్సిపాలిటీ సమస్యలను పరిష్కరించి ఉద్యోగుల రుణం తీర్చు కుంటానని ఏదులాపురం మున్సిపల్ చైర్ పర్సన్ పోకబత్తిన అనిత అన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవం కు ముఖ్యఅతిథిగా ఏదిలాపురం మున్సిపల్ చైర్మన్ అనిత మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా ఉద్యోగులు ఇక్కడ తమ సమస్యల కోసం ఐక్యతగా ఏర్పడటం ఆనందంగా ఉందని వారి సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తామని వారు కూడా ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ యుద్ధం పై రవిమారుతి మాట్లాడుతూ అమెరికా ప్రపంచంలో పెత్తందారీ విధానాన్ని కొనసాగిస్తుందని అనేక దేశాలను కబళించి సామ్రాజ్యాన్ని విస్తరించుకోవటానికి ప్రయత్నిస్తుందని అమెరికా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక యుద్ధాలు చేస్తుందని వేల మంది అమాయక ప్రజలు బలి అవుతున్నారని లక్షల కోట్ల రూపాయల ధనం వృధా అవుతుందని అందరికీ ఆమోదయోగ్యమైన ఐక్యరాజ్యసమితి ఉండగా పెట్రోలియం ఉత్పత్తి చేస్తున్న దేశాలలో జోక్యం చేసుకుని తన అనుకూల ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకోవడానికి ప్రయత్నం చేస్తుందని అన్నారు. అలాగే భారతదేశము తటస్థ విధానాన్ని అవలంబించడం సరైనది కాదని ఇలాంటి విధానం రేపు మనకు కూడా నష్టదాయకంగా ఉంటుందని మనలను రక్షించడానికి కూడా మరెవరు రారని స్పష్టమైన వైఖరిని కలిగి ఉండి అమెరికన్ సామ్రాజ్యవాదంను ఖండించాలని అన్నారు. ఉద్యోగుల సంక్షేమమే కాకుండా సామాజిక స్పృహ కలిగి ఇలాంటి సెమినార్లు ఏర్పాటు చేసిన ఉద్యోగుల సంఘాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు బుర్ర మహేష్ కదువ నవీన్ వెంపటి ఉమారాణి దండి రంగారావు దండి శ్రీజ దివ్య వెంకటరెడ్డి బి భాస్కర్ బి ప్రసాద్ పూల్ చంద్ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు విజయ్ ఎర్రమల్ల శ్రీనివాసరావు వెంకటేశ్వర్లు శోభన్ శంకర్ కిషన్ నాయక్ రాములు నాయక్ మల్లయ్య సాయిబాబా దేవయ్య పెరుమాళ్ళ పల్లి శ్రీనివాస్ వెంకటరమణ వీరన్న మల్లికార్జున్ రాణి ఎస్ వెంకటేశ్వరరావు టి శ్రీనివాసరావు పుల్లయ్య మధుకర్ రెడ్డి పి వెంకటేశ్వరరావు హరికిషన్ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ - జడ్చర్ల జాతీయ రహదారి విస్తరణలో పాత కాలపు చెట్ల నరికివేత

### ::: పర్యావరణ ప్రేమికులు ఆందోళన





మిర్యాలగూడ మార్చి 29:- (ప్రభాత సూర్య) : కోదాడ - జడ్చర్ల జాతీయ రహదారి విస్తరణలో భాగంగా మిర్యాలగూడ పట్టణంలోని ఈదులగూడ, హౌసింగ్ బోర్డు కాలనీ, కలాల్వాడ, రాజీవ్ చౌక్, పాత బస్టాండ్, కొత్త బస్టాండ్, హనుమాన్ పేట, ఎఫ్సిఐ, ప్రకాష్ నగర్, వేంకటాద్రిపాలెం ఇలా దేవరకొండ వరకు ఉన్న పాత కాలపు చెట్లు నరికి వేయబడ్డాయి హరితం లోపించించి బోసి పోయింది. మిర్యాలగూడ పట్టణం రోడ్డుకిరువైపులా చెట్ల నీడకు చోటు లేకుండా పోతుంది. 50 నుండి 70 సంవత్సరాలుగా ఉన్న పెద్ద చెట్లను నరికివేసిన ఘటన పట్ల పర్యావరణ ప్రేమికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారి డివైడర్ల మధ్య మొక్కలు నాటారు. మరి కోదాడ - జడ్చర్ల రహదారి డివైడర్ మధ్య జాలి ఏర్పాటు చేశారు. మొక్కలు లేనందున నాలుగు దారుల కోదాడ - జడ్చర్ల రహదారిపై రాత్రి సమయంలో వెళ్లే, వచ్చే వాహనాల హెడ్ లైట్ల వెల్తురు డ్రైవర్లపై పడి ప్రమాదాలు జరిగే అవకాశాలున్నాయి. రోడ్డు డివైడర్ నిర్మాణంలో రెండు గోడల మధ్య ఉన్న స్థలాన్ని గ్రీన్ బెల్ట్‌గా ఉపయోగించి చెట్లను నాటే ఆలోచన డిజైన్ చేయకపోవడం విడ్డురంగా ఉందని పలువురు పేర్కొంటున్నారు. గ్రీనరి దృష్ట్యా డివైడర్ డిజైన్, రోడ్డు డిజైన్ మార్చి పెద్ద చెట్లను కాపాడాలన్నారు. డివైడర్లలో మొక్కలు నాటి పర్యావరణంతో రాత్రి వేళ ప్రమాదాలు నివారించ వచ్చని పలువురు పేర్కొంటున్నారు. పెద్ద చెట్టు ప్రొక్లైన్ తో తొలగించి వేరే చోట రోడ్డు పక్కనే నాటే సాంకేతిక పరిజ్ఞానం కొన్ని దేశాల్లో అమలు చేస్తుండగా మన దేశంలో వినియోగించకపోవడం విడ్డురమని పలువురు అంటున్నారు. చిన్న మొక్క నాటితే పెరిగేందుకు 10--15 ఏళ్లు, కొన్ని చెట్లకు 20 ఏళ్లు పడుతాయని పర్యావరణ ప్రేమికులు అంటున్నారు. అప్పటివరకు నీడ, చల్లటి గాలి, వాయు శుద్ధి కోల్పోతామన్నారు. అభివృద్ధి అంటే ప్రకృతిని తుడిచిపెట్టడం కాదు ఉన్న చెట్లను డిజైన్‌లో ఉంచి ముందుకు సాగాలని ఫాతిమా ఎన్విరాన్మెంట్ డెవలప్మెంట్ సొసైటీ చైర్మన్, వ్యవస్థాపక చైర్మన్ ఎండి.పర్వేజ్ పేర్కొంటున్నారు.

# ఏప్రిల్ 1 నుండి జరిగే కుల గణనలో బీసీలను లెక్కించాలి

### బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షుడు శ్యామ్ కుర్మ



మిర్యాలగూడ మార్చి 29:-( ప్రభాత సూర్య) : కొన్ని దశాబ్దాలుగా బీసీ సంఘాలు చేసిన పోరాటాల ఫలితంగా, కేంద్ర ప్రభుత్వం ఈసారీ జరిగే జాతీయ జనగణలో సమగ్ర కులగణన చేపడుతామని నిర్ణయించడం అభినందనీయమని బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షుడు శ్యామ్ కుర్మ అన్నారు. మిర్యాలగూడ పట్టణంలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రెండు దఫాలుగా జరుపుతున్న జనగణనలో మొదటి దపా జరిగే కుటుంబాల లెక్కింపులో ఎస్సీ,ఎస్టీ కుటుంబాలను లెక్కిస్తు, బీసీ కుటుంబాలను మాత్రం ఎందుకు లెక్కించడం లేదని శ్యామ్ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బీసీ కుటుంబాలను కూడా లెక్కిస్తేనే భవిష్యత్తులో బీసీ సమగ్ర కులగణన డేటా సంపూర్ణంగా మొదటిసారిగా అధికారికంగా అందుబాటులోకి వస్తుందని ఆయన తెలిపారు. కుక్కలను బర్రెలను మిగతా జంతువులను లెక్కిస్తున్న ప్రభుత్వం బీసీలను ఎందుకు లెక్కించడం లేదన్నారు. ఏప్రిల్ ఒకటిన ప్రారంభమయ్యే కుటుంబాల లెక్కింపు కోసం జరిగే 33 కాలంతోపాటు 34వ కాలంగా ఓబీసీ కుటుంబాలను కూడా చేర్చాలని ఆయన కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు, మందల విజయ్ కుమార్, కుర్మా, ఆదే యాదగిరి, కుర్మా, నల్ల రమేష్, నల్ల సాయి, గణం శివ, కుందే మహేష్ బర్ల సురేష్ కుం సందీప్ కుంద శివకుమార్, నరేష్, శ్రీకాంత్, సాయి, సంతోష్,నర్రి నరేష్, గణం సతీష్, గనం సాయి పాల్గొన్నారు.

# ఉల్లాస్ అమ్మకు అక్షరమాల





పెగడపల్లి మార్చి 29 (ప్రభాత సూర్య) పెడపల్లి మండలం నామాపూర్ గ్రామంలో ఉల్లాస్ అమ్మకు అక్షరమాల కార్యక్రమంలో నామాపూర్ ప్రభుత్వ పాఠశాలలో మహిళా సంఘం సభ్యులకు అక్షరాస్యత పరీక్ష నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ చిర్ర రజిత - రమణాకర్ మాట్లాడుతూ విద్య ఎంతో అవసరమని మహిళలు చదవడంతో చదవడంతో కుటుంబంతోపాటు గ్రామ అభివృద్ధికి తోడ్పడుతుందని అక్షరాస్యత వల్ల వెలుగులు నింపుతూ సమాజాభివృద్ధికి తోడ్పడుతుందని సర్పంచ్ చిర్ర రజిత -రమణాకర్ అన్నారు ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ చిర్ర రజిత- రమణాకర్, ఉప సర్పంచ్ ఎలగందుల విష్ణు, సిఏ లు ప్రభావతి ,జులేఖ మరియు మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు





### 8 వ వార్డులో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న మున్సిపల్ చైర్మన్ బీజాన బాలమణి భాస్కర్

ఆలేరు మార్చి 29 ప్రభాత సూర్య : ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో 8 వ వార్డులో ఆదివారం రోజున పరిశుద్య పనులను ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేసి వార్డును పరిశీలించారు. అనంతరం అక్కడ ప్రజల సమస్యలు తెలుసుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ బీజన బాలమణి భాస్కర్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డులను శుభ్రంగా ఉంచుకోవాలని, ఘన వ్యర్థాలను మురికి కాలువలలో వేయవద్దని కాలనీ వాసులను కోరారు. అలాగే బహిరంగ ప్రదేశాల్లో చెత్తను పారవేయవద్దని విజ్ఞప్తి చేశారు. మున్సిపాలిటీ చెత్త సేకరించే వాహనంలో వేయాలని తెలిపారు. వార్డులో ఎలాంటి సమస్య ఉన్న నా దృష్టికి తీసుకువస్తే ఆ సమస్యలను అతి త్వరలో పరిష్కరిస్తానని వార్డు ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు ఆడెపు బాలస్వామి, ఎండి ఖలీల్, రాచర్ల నరసింహులు, మంత్రి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు



### ఖమ్మం టిడిపి కార్యాలయంలో ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఖమ్మం( ప్రభాత సూర్య ప్రతినిధి) : ఖమ్మం తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశంపార్టీ 44 వ వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా కార్యాలయంలో ఘనంగా ఉత్సవాలు జరుపుకోవడం జరిగింది, ముందుగా కార్యాలయంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీఆర్ 1982 లో తెలంగాణ గడ్డపై హైదరాబాద్ నడిబొడ్డున ఎంతో పటిస్తాత్మకంగా పేదలు రైతులు బడుగు బలహీన వర్గాల కొరకు ఈ పార్టీని స్థాపించారని స్థాపించిన తొమ్మిది నెలల్లోనే పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి పటేల్ పట్వారి వ్యవస్థను రద్దు చేయడం మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కిలో రెండు రూపాయలు బియ్యం వృద్ధులకు పింఛన్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజాదారణ పొందిన పార్టీ అని కొనియాడారు నేటికి 44 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వేడుకలు పలు రాష్ట్రాల్లో ఘనంగా జరుగుతున్నాయని అన్నారు. అనంతరం ఎన్టీఆర్ సర్కిల్ కూడలిలో గల ఎన్టీఆర్ విగ్రహానికి నేతలు పాదయాత్రగా బయలుదేరి నివాళులర్పించారు. అనంతరం కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎల్ఈడి స్క్రీన్ ద్వారా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు లోకేష్ బాబు ల స్పీచ్ తిలకించడం జరిగింది.అనంతరం పార్టీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా పార్టీ కార్యాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి వచ్చిన సీనియర్ నాయకులకు హడ్ హక్ కమిటీ సభ్యులు మరియు ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం వారికి శాలువాలతో సత్కరించి ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేతినేని హరీష్ వడ్డేం విజయ్ గుత్తా సీతయ్య వనమ వాసు మంద వెంకటనారాయణ మందడపు సుధాకర్ మండపూడి శ్రీనివాస్ గుండెపిన్ని నాగేశ్వరరావు చింతనిప్పు నాగేశ్వరరావు మీగడ రామారావు రాజరాజేశ్వరి మేకల సత్యవతి చలసాని ఝాన్సీ నల్లమల రంజిత్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



### హైకోర్టు అడ్వకేట్ చలకాని వెంకట్ యాదవ్ ని సన్మానించిన ప్రేమ సేవా సదనం సభ్యులు

ఆలేరు : మార్చి 29. ప్రభాత సూర్య : హైకోర్టు అడ్వకేట్, హైకోర్టు మాజీ ప్రభుత్వ ప్లీడర్,సీనియర్ న్యాయవాది,పేదల పక్షపాతి, న్యాయం కోసం కొట్లాడే ప్రజల మనిషి, చలకాని వెంకట్ యాదవ్ రాష్ట్ర హైకోర్టు బార్ కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైన శుభ సందర్భంగా ప్రేమ సేవాసదనం స్వచ్ఛంద సేవ సంస్థ,ఆలేరు ఆధ్వర్యంలో హైదరాబాదులో ఆదివారం కలుసుకొని ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు పొందాలని, తన సేవా ని రతిని చాటుకుంటూ న్యాయాన్ని కాపాడాలని కోరారు. ప్రేమ సేవా సదనం ఫౌండర్, ఆలేరు మాజీ సర్పంచ్, ఆకవరం మోహన్ రావు, డైరెక్టర్ మహమ్మద్ ఖుర్షిద్ పాషా, దూడం మధు, చెక్క పరశురాములు తదితరులున్నారు.

# మూసీ విషపు నీరు బదులుగా గోదావరి జలాలను అందించాలి

**::: సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా**





భూదాన్ పోచంపల్లి, మార్చి 29(ప్రభాత సూర్య ): మూసీ విషపు జలాల నుండి పోచంపల్లి ప్రాంత ప్రజలను, రైతులను విముక్తి కల్పించడానికి కొండపోచమ్మ ప్రాజెక్టు నుండి శామీర్ పేట చెరువులోకి గోదావరి జలాలు తెచ్చి షామీర్ పేట చెరువు నింపి ఆచెరువు నుండి ఘట్కేసర్ మండలం ఏదులబాద్ చెరువు ద్వారా మూసీ కావలోకి గోదావరి జలాలు మల్లించి పోచంపల్లి ప్రాంతంలోని రైతాంగానికి సాగునీరు అందించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. పోచంపల్లి పట్టణ పరిధిలోని నారాయణగిరిలో ఇంటింటికి సీపీఎం కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ పోచంపల్లి ప్రాంతం మూసీ విషపు జలాలతో భూములు మొత్తం ధ్వంసంమై ఎలాంటి పంటలు పండకుండ ఎడారిగా మారే ప్రమాదం ఉన్నదని ఆవేదన వెలిబుచ్చారు. పాలకులు అధికారం కోసం వాగ్దానాలు చేయడం గెలిచిన తర్వాత ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకపోవడం పరిపాటిగా మారిందని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల ముందు తర్వాత కూడా మూసీ జల కాలుష్యాన్ని అరికట్టి యాదాద్రి భువనగిరి జిల్లా రైతాంగానికి, ప్రజలకు విముక్తి కలిగిస్తానని చెప్పారని అన్నారు. కానీ మాట మార్చి శుద్ధికరణ కాదు మూసీని అది కూడా హైదరాబాద్ ప్రాంతాన్ని మాత్రమే సుందరీ కరణ చేస్తానని చెప్పడం ఎట్లా కరెక్ట్ అని ప్రశ్నించారు. అందం హైదరాబాదుకు మురికి యాదాద్రి జిల్లాకా అని ప్రశ్నించారు. ఇప్పటికే మురికి నీళ్లతో రైతులు, వ్యవసాయ కూలీలు, వృత్తిదారులు అనేక రోగాల బారిన పడుతున్నారని అన్నారు. ఒక మనుషులే కాదు పాడి ఆవులు, బర్రెలు, గొర్రెలు, మేకలు, మత్స్య సంపద కూడా విషయంగా మారుతున్న పరిస్థితి ఉన్నదని అన్నారు. ఈ ప్రాంత ప్రజలు కొత్త కొత్త రకాలైన జబ్బులతో ప్రాణాలను కూడా పోగొట్టుకుంటున్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ ప్రాంతం ప్రజల ఆరోగ్యం, నీటి విషయంలో తగిన బాధ్యత తీసుకొని మూసీ విషపు నీళ్లకు బదులుగా గోదావరి జలాలు అందించాలని నర్సింహ ప్రభుత్వాన్ని కోరినారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, మాజీ డివిజన్ కార్యదర్శి గూడూరు అంజిరెడ్డి, మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, మాజీ జిల్లా కమిటీ సభ్యులు పగిళ్ల లింగారెడ్డి, టౌన్ కార్యదర్శి దుబ్బాక జగన్, మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, శాఖ కార్యదర్శి గూడూరు రాంరెడ్డి, టౌన్ కమిటీ సభ్యులు వడ్డెపల్లి యాదగిరి, నాయకులు గూడూరు క్రిష్ణా రెడ్డి, సామల సత్తిరెడ్డి, రామస్వామి అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమం కోసమే ఆధ్యాత్మిక కార్యక్రమాలు

**::: మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు**





మిర్యాలగూడ మార్చి 29:- (ప్రభాత సూర్య) : ప్రజల సంక్షేమం, ప్రాంత అభివృద్ధి కోసం ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఎంతో కీలకమని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు పేర్కొన్నారు. శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీ రామచంద్ర రామానుజ జీయర్ స్వామి వారి సంకల్పంతో వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో ఎన్ఎస్పీ క్యాంపు రాజీవ్ స్టేడియంలో నిర్వహిస్తున్న శ్రీ మహాలక్ష్మి యాగంలో ఆదివారం మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల ఆధ్యాత్మిక చైతన్యం పెరిగినప్పుడే సమాజంలో సుస్థిర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమం తన లక్ష్యమని, ఎల్లప్పుడూ ప్రజల మధ్య ఉండి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఇలాంటి యాగాలు రాష్ట్రానికి శాంతి, సమృద్ధి తీసుకురావాలని కోరుకుంటూ, నిర్వాహకులను ఆయన అభినందించారు. భక్తులు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, యాగ మహోత్సవ కమిటి చైర్మన్ బండారు కుశలయ్య, రైస్ మిల్లర్స్ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, కోశాధికారి గందే రాము, ఆయిల్ శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ రేపాల పురుషోత్తంరెడ్డి ఉన్నారు.

# రామేశ్వరం బండ సమగ్ర అభివృద్ధికి సంపూర్ణ సహకారం

**రామేశ్వరంబండ జిహెచ్ఎంసి ఇంద్రపురి కాలనీలో**
**సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన**



పటాన్చెరు, మార్చి 29,ప్రభాత సూర్య : మండలం లోని రామేశ్వరంబండ సమగ్ర అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి హామీ ఇచ్చారు. ఆదివారం సాయంత్రం రామేశ్వరంబండ పరిధిలోని ఇంద్రపురి కాలనీలో పది లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో రామేశ్వరంబండ పరిధిలోని నాలుగు వార్డుల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు భారీ విజయాన్ని అందించడం పట్ల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ప్రతి హామీ నెరవేర్చేందుకు ప్రణాళిక బద్ధంగా నిధులు కేటాయించడంతోపాటు నిర్దేశించిన లక్ష్యంలోగా పనులు పూర్తి చేస్తామని తెలిపారు. రాబోయే రోజుల్లోనూ మరిన్ని అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టబోతున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పూర్తి పారదర్శకతతో ప్రభుత్వ పథకాలు అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ప్రమీల, మున్సిపల్ కమిషనర్ అజయ్ రెడ్డి, వైస్ చైర్మన్ హరీష్ రెడ్డి, కౌన్సిలర్లు అంతిరెడ్డి, రమేష్, వంకదోత్ రమేష్, మాజీ ప్రజా ప్రతినిధులు, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**ఎట్టయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ రాముల వారి రథోత్సవంలో శాసనసభ్యులు**

# గూడెం మహిపాల్ రెడ్డితో కలిసి పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్.





పటాన్చెరు, మార్చి 29,ప్రభాత సూర్య : మండలం లోని శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని పటాన్‌చెరు పట్టణంలో జలగరి ఎట్టయ్య ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించిన శ్రీ రాముల వారి రథోత్సవ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ,ఎం.డి. ఆర్.ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ స్వామివారి దివ్య రథాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులతో కలిసి రథోత్సవ ఊరేగింపులో పాల్గొన్నారు. రథోత్సవం సందర్భంగా పటాన్‌చెరు పట్టణం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయి, స్వామివారి దివ్య దర్శనం భక్తులలో ఆధ్యాత్మిక ఉల్లాసాన్ని కలిగించింది. ఈ కార్యక్రమంలో దేవా, మల్లేష్, వెంకటేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, భక్తులు మరియు,ఎం. పి. ఆర్.యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





**మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం..**

# కాలనీవాసులకు ఇబ్బంది

వనపర్తి జిల్లా కొత్తకోట మున్సిపల్ కేంద్రంలో భక్త మార్కండేయ ఆలయం దగ్గర ఉన్న కాలనీలో గత కొన్ని రోజులుగా మున్సిపల్ కార్మికులు రాకపోవడంతో ఎక్కడికక్కడ చెత్త చెదారం డ్రైనేజీలో పేరుకుపోయింది. దీంతో కాలనీలోని యువకులు మహిళలు పరిసర ప్రాంతాలలో ఉన్న డ్రైనేజీ చెత్త ప్లాస్టిక్ కవర్లను స్వయంగా శుభ్రం చేసి తమ నిరసన తెలిపారు. ఎన్నిసార్లు అధికారులకు సంప్రదించిన పట్టించుకోవడంలేదని వారు వాపోయారు. ఇకనైనా అధికారులు స్పందించి కాలనీలో పేరుకుపోయిన చెత్తను తొలగించాలని వారు కోరారు.





**ఘనంగా పటాన్‌చెరు నియోజకవర్గంలో**

# ఈద్ మిలాప్ కార్యక్రమం నిర్వహణ

పటాన్చెరు, మార్చి 29,ప్రభాత సూర్య : మండలం లోని భారతి నగర్ విభాగ పరిధిలోని ఓల్డ్ ఎం.ఐ.జి కాలనీలో ఉన్న మస్జిదే మొహమ్మదియా మస్జిద్‌లో ఈద్ మిలాప్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులకు ఈద్ శుభాకాంక్షలు తెలియజేసి, సమాజంలో సోదరభావం, సామరస్యంతో పండుగలను జరుపుకోవాలని ఆకాంక్షించారు. పరస్పర గౌరవం, ఐక్యతతో ముందుకు సాగితే సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మస్జిదే మొహమ్మదియా మస్జిద్ సదర్ హమీద్, మౌలానా ముఫ్తీ హసదుద్దీన్, ఆలమ్ అంసారి, మొయినుద్దీన్, వాజిద్ పాషా, మహమ్మద్, ముబిన్, మైనారిటీ అధ్యక్షుడు అజీముద్దీన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పాషా తదితర నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# కౌన్సిలర్ కు ఘన సన్మానం



చండూరు ప్రభాత సూర్య... నూతన ఎన్నికైన చండూరు కౌన్సిలర్ అదేవిధంగా మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు , మరియు కోడి సుష్మా వెంకన్న, కలిపి కూడా జనార్ధన్,మునుగోడు కాంగ్రెస్ నాయకులు చెరుకు జనార్ధన్ ఘనంగా సత్కరించారు పద్మశాలీలు ఎక్కడున్నా గానీ మనందరం కూడా ఐక్యమత్యంతో ఉండాలని మనందరం కలిసి పనిచేయాలని వారి పేర్కొన్నారు చండూర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు చేరిపల్లి రాము తదితరులు పాల్గొన్నారు

# అర్ధాకలితో అలమటిస్తున్న దామరచర్ల బిసి బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినీలకు కుడుపునిండా భోజనం అందించాలి

### ::: ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి సైదా



మిర్యాలగూడ, మార్చి 29:- (ప్రభాత సూర్య) : రెండోసారి అన్నం పెట్టమన్న విద్యార్థినిలను మోకాళ్ళపై నిలబెట్టిన ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలని మిర్యాలగూడ డివిజన్ కార్యదర్శి కుర్ర సైదానాయక్ కోరారు. పాఠశాల వద్ద ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గం శ్రీనివాస్ నగర్ లోని దామరచర్ల బిసి బాలికల గురుకుల పాఠశాలలో పేద మధ్యతరగతి విద్యార్థులు కడుపు నిండా అన్నం సరిపోలేదు అన్నం పెట్టమని రెండో సారి అడిగితే కనికరం లేని పాఠశాల ప్రిన్సిపాల్ 8, 9 తరగతుల విద్యార్థినిలను రాత్రి 8 గంటల నుండి 9 గంటల వరకు సుమారు గంటపాటు మోకాళ్ళ మీద నిలబెట్టారు. ఇప్పటికే మైనస్ లో ఉన్నాం ఎక్కువ అన్నం ఎక్కువ కూరలు పెట్టలేం విద్యార్థులు ఎవరైనా అన్నం సరిపోలేదు మళ్లీ పెట్టండి అంటే అందరికీ ఇదే గతి అని ప్రిన్సిపాల్ విద్యార్థినులను చిత్రహింసలకు గురి చేస్తున్న దృశ్యం ఎవరైనా విద్యార్థులు విషయాలను తల్లిదండ్రులకు గాని బయట వ్యక్తులకు గాని తెలిపితే వారికి టీసీలు ఇచ్చి పంపిస్తామని బెదిరిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలని ఒక పక్క నెలకోసారి విజిటింగ్ చేయిస్తున్నారన్నారు. కనికరంలేని దామరచర్ల బిసి బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ను సర్వీస్ నుంచి తొలగించాలన్నారు. గత 20రోజుల నుంచి ఎలాంటి మెను అమలు చేయకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. నల్లగోండ బిసి బాలికల గురుకుల పాఠశాల ఆర్సిఓ దృష్టికి ఎన్నీ సార్లు తీసుకు పోయినా ఫలితం లేదన్నారు. పేద మధ్యతరగతి విద్యార్థులు అర్థాకలితో అలమటిస్తున్న పట్టించుకోకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు జగన్ జిల్లా కమిటీ సభ్యులు సంపత్ బన్నీ వెంకటేష్ పాల్గొన్నారు

# వరి ధాన్యానికి ధర రోజుకో రేటు నష్టపోతున్నామని రైతుల ఆందోళన



మిర్యాలగూడ మార్చి 29:- (ప్రభాత సూర్య) : ఆరుగాలం శ్రమించి పండించిన రైతుల వరి ధాన్యం కొనుగోలులో మిల్లర్లు రోజుకో విధానం పాటించడం వల్ల రైతు తీవ్రంగా నష్టపోతున్నారని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరే పల్లి వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం రైతు సంఘం నాయకులు మండలం, పట్టణంలోని అనేక రైస్ మిల్లు కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ గత 20 రోజులుగా వరి ధాన్యాన్ని మిల్లర్లు 2730 రూపాయలకు పైగా కొనుగోలు చేశారని, ఒకేసారిగా 100 నుండి 150 రూపాయలు వరకు ధర తగ్గించి కొనుగోలు చేస్తున్నారని ఇది రైతాంగానికి తీవ్ర నష్టపరిచే విధంగా ఉందన్నారు. సాగర్ ఎడమ కాలువ ఆయకట్టు కింద వరి కోతలు ముమ్మరంగా సాగుతున్నాయని మిల్లులకు వరి ధాన్యం అధికంగా రావడంతో ధర తగ్గించారన్నారు. దీనికి తోడు పచ్చ గింజలు, తాలు కనబడగానే తాము ధాన్యం కొనుగోలు చేయమని పేచి పెట్టడం వల్ల రైతులు నిరాశ పడుతున్నారన్నారు. ఈ సారి విత్తనాలు దగ్గర నుండి పొలాలు కోసే వరకు అనేక ఇబ్బందులు రైతులు ఎదుర్కొన్నారని ముఖ్యంగా యూరియా బుకింగ్ యాప్ పెట్టడం వల్ల యూరియా అందక దిగుబడి తగ్గిందని వారు తెలిపారు. విషయాలన్నిటిని మిల్లర్లు అర్థం చేసుకొని రైతాంగానికి సహకరించాలని కోరారు. ధాన్యం క్వింటాలుకు 3,000 రూపాయలు చొప్పున కొనుగోలు చేసిన రైతుకు గిట్టుబాటు ధర రావటం లేదన్నారు. ఇది ఇలా ఉండగా కౌలు రైతుల పరిస్థితి మరింత ఘోరంగా ఉందని, ధాన్యం కొనుగోలు విషయంపై ప్రభుత్వం నిఘా పెంచాలని, లేని పక్షంలో తమ సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. రైతాంగం సైతం అమ్మకాలపై తొందరపడకుండా వరి దాన్యం ఎండేంతవరకు ఓపిక పట్టాలన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు రాగిరెడ్డి మంగారెడ్డి శ్రీనివాస్రెడ్డి, గోవింద్రెడ్డి, వెంకట్ రెడ్డిలు ఉన్నారు.

# విజ్ఞాన్ జ్యోతి హై స్కూల్ ప్రారంభం - ప్రారంభించిన దోనాల శ్రీనివాస్‌రెడ్డి

నల్గొండ ప్రభాత సూర్య : ఎస్ ఆర్ ప్రైమ్ స్కూల్ కరికులం తో ఫోకస్ బ్రాంచ్ నల్గొండ పట్టణంలోని రామగిరి పద్మజ్యోతి కాంప్లెక్స్ లో ఆదివారం విజ్ఞాన్ జ్యోతి హై స్కూల్ ఫోకస్ బ్రాంచ్ ని ఉమ్మడి నల్గొండ జిల్లా ఎస్ఆర్ జోనల్ ఇన్చార్జ్ దోనాల శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. నల్గొండ పట్టణంతో పాటు ఇతర జిల్లాల నలుమూలల నుండి వేల సంఖ్యలో విద్యార్థులు తల్లిదండ్రులు హాజరయ్యారు . ఈ సందర్భంగావిద్యార్థులు మరియు తల్లిదండ్రులు కు ఏర్పాటు చేసిన సమావేశం లో ఎస్ ఆర్ జోనల్ ఇంచార్జ్ ధోనాల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రానున్న కాలంలో విద్యావ్యవస్థ బలోపేతం లో భాగంగా ప్రతి విద్యార్థి నాయకత్వం మరియు పోటీ పరీక్షలకు సన్నద్ధం కావడానికి అవసరమైన అన్ని విధానాలను విద్యార్థులకు సమకూర్చి విలువల తో కూడిన విద్యా అందిచడం ఫోకస్ బ్యాచ్ ముఖ్య ఉద్దేశమని, భవిష్యత్తు లో ఉన్న విద్యా వ్యవస్థ పోటీని దృష్టిలో ఉంచుకొని ఇప్పుడు నూతనంగా మన నల్లగొండలో ఫోకస్ విద్యా సంస్థను ప్రారంభించి విద్యార్థిని విద్యార్థులను ప్రోత్సహించడం తో పాటు విద్యార్థులలో మేధాశక్తిని మెరుగుపరిచేందుకు ఫోకస్ కరిక్యులం బోధన ఎంతో అవసరం ఉంటుందని తెలిపారు. నల్గొండ పట్టణంలో మొట్టమొదటగా జేఈఈ, మెయిన్స్, అడ్వాన్స్, మరియు నీట్ పరీక్ష లలో వున్నత్ స్థాయిలో శిక్షణ ఇచ్చి పోటీ పరీక్షలలో నల్గొండ విద్యార్థులని ముందు వరుసలో నిలబెట్టే విధంగా ఎస్ ఆర్ కరికులం విజ్ఞాన్ జ్యోతి ఫోకస్ హై స్కూల్ ఉంటుందని ఎస్ ఆర్ ఇన్చార్జి దోనాల శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్ ఆర్ విద్యాసంస్థల ఛైర్మెన్. ఎనగందుల వరదారెడ్డి , డైరెక్టర్ సంతోష్ రెడ్డి సీ ఈ ఓ సురేందర్ రెడ్డి లు నల్గొండలో నూతన ఫోకస్ బ్రాంచ్ హై స్కూల్ ఏర్పాటు కావడం పట్ల అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మజ్యోతి కాంప్లెక్స్ చైర్మన్ మీరిలా యాదగిరి తో పాటు ఎస్ ఆర్ కాలేజ్ స్కూల్ ప్రిన్సిపల్స్ , ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.ఎస్ ఆర్ కాలేజ్ స్కూల్ ప్రిన్సిపల్స్ , ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.



# అల్లు శిరీష్-నయనిక దంపతులను ఆశీర్వదించిన బండి సంజయ్

ప్రముఖ సినీ నిర్మాత అల్లు అరవింద్ కుమారుడు, నటుడు అల్లు శిరీష్, నయనిక రెడ్డి దంపతులను కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఆశీర్వదించారు. ఇవాళ హైదరాబాద్‌లోని అల్లు అరవింద్ నివాసానికి వెళ్లిన బండి సంజయ్, నూతన వధూవరులకు తన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బండి సంజయ్ సోషల్ మీడియాలో స్పందిస్తూ, "నూతన దంపతులు అల్లు శిరీష్, నయనిక రెడ్డిలకు నా హృదయపూర్వక ఆశీస్సులు తెలియజేస్తున్నాను. వారి వైవాహిక ప్రయాణం ఆనందంగా, అద్భుతంగా సాగాలని కోరుకుంటున్నాను" అని అన్నారు. అల్లు శిరీష్, నయనిక రెడ్డిల వివాహం ఈ నెల మార్చి 6న హైదరాబాద్‌లో అంగరంగ వైభవంగా జరిగిన విషయం తెలిసిందే. పారిశ్రామికవేత్త అయిన నయనిక రెడ్డిని శిరీష్ ప్రేమ వివాహం చేసుకున్నారు. ఈ వివాహ వేడుకకు ఇరు కుటుంబ సభ్యులతో పాటు పలువురు సినీ, రాజకీయ రంగ ప్రముఖులు హాజరయ్యారు. ఇప్పటికే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వంటి ప్రముఖులు నూతన దంపతులను కలిసి తమ ఆశీస్సులు అందించారు.



## మణికొండ అపార్ట్‌మెంట్‌లో భారీ అగ్నిప్రమాదం.. తప్పిన ప్రాణ నష్టం

హైదరాబాద్ నగరంలోని మణికొండలో ఆదివారం భారీ అగ్నిప్రమాదం జరిగింది. స్థానిక అల్కాపూర్ టౌన్‌షిప్‌లోని ఒక అపార్ట్‌మెంట్‌లో ఉన్న ఫ్లాట్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో నివాసితులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ప్రాణభయంతో అపార్ట్‌మెంట్ వాసులు వెంటనే భవనం ఖాళీ చేసి రోడ్లపైకి పరుగులు తీశారు. వివరాల్లోకి వెళ్తే.. రోడ్ నెంబర్ 25లోని అపార్ట్‌మెంట్‌లో ఉన్న ఓ ఫ్లాట్ నుంచి దట్టమైన పొగలు, మంటలు రావడం స్థానికులు గమనించారు. మంటల తీవ్రత ఎక్కువగా ఉండటంతో చుట్టుపక్కల ఫ్లాట్ల వారు కూడా అప్రమత్తమై బయటకు వచ్చారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది రెండు ఫైర్ ఇంజన్లతో హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. సుమారు గంటన్నర పాటు శ్రమించి మంటలను పూర్తిగా అదుపులోకి తెచ్చారు. సిబ్బంది సకాలంలో స్పందించడంతో మంటలు ఇతర ఫ్లాట్లకు వ్యాపించకుండా నివారించగలిగారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. కేవలం ఆస్తి నష్టం మాత్రమే జరిగినట్లు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్లే ప్రమాదం జరిగి ఉండవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. క్లూస్ టీమ్, ఫైర్ సిబ్బంది ఘటనా స్థలంలో నమూనాలు సేకరించి దర్యాప్తు చేపట్టారు.

## వికారాబాద్ పెట్రోల్ దాడి చికిత్స పొందుతూ సర్పంచ్ కుమారుడు మృతి

వికారాబాద్ జిల్లాలో ఆస్తి తగాదాల నేపథ్యంలో జరిగిన పెట్రోల్ దాడి ఘటన విషాదాంతమైంది. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన సర్పంచ్ కుమారుడు చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. ఆయన పినతల్లి రూప్‌సింగ్ తండా సర్పంచ్ రమణిబాయ్ పరిస్థితి విషమంగా ఉంది. వివరాల్లోకి వెళితే.. పరిగి మండలం రూప్‌సింగ్ తండాకు చెందిన అమర్ సింగ్ అనే వ్యక్తి ఆస్తి వివాదాల నేపథ్యంలో తన తండ్రి, పిన తల్లి (సర్పంచ్ రమణిబాయ్) కుటుంబంపై



కక్ష పెంచుకున్నాడు. ఈ క్రమంలో వారిపై పెట్రోల్ పోసి నిప్పు అంటించాడు. ఈ ఘటనలో రమణిబాయ్, ఆమె కుమారుడు వెంకటేశ్‌లు తీవ్రంగా గాయపడటంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ వెంకటేశ్ మృతి చెందాడు. సర్పంచ్ రమణిబాయ్ పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కౌన్సిలర్‌కు ఘన సన్మానం

చండూరు ప్రభాత సూర్య... నూతన గనికైనా చండూరు కౌన్సిలర్ అదేవిధంగా మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు , మరియు కోడి సుష్మా వెంకన్న, కలిపి కూడా జనార్ధన్,మునుగోడు కాంగ్రెస్ నాయకులు చెరుకు జనార్ధన్ ఘనంగా సత్కరించారు పద్మశాలీలు ఎక్కడున్నా గానీ మనందరం కూడా ఐక్యమత్యంతో ఉండాలని మనందరం కలిసి పనిచేయాలని వారి పేర్కొన్నారు చండూర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు చేరిపల్లి రాము తదితరులు పాల్గొన్నారు





## ఏప్రిల్ 5 నుంచి మీనావోలు లో మాస్ ప్రీమియర్ లీగ్ ప్రారంభం


ఖమ్మం( ప్రభాత సూర్య ప్రతినిధి ) : ఖమ్మం జిల్లాలోని మధిర నియోజకవర్గం పరిధిలో గల ఎర్రుపాలెం మండలంలోని మీనవోలు గ్రామంలో ఏప్రిల్ 5 నుంచి స్థానిక పిల్లిబోస్ గ్రౌండ్ లో ముస్లి ఐక్య సంఘం ఆధ్వర్యంలో అంతర్ రాష్ట్రీయ మెగా టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ను ఘనంగా నిర్వహించనున్నట్లు ముస్లి ఐక్య సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మౌలానా షేక్ ముజాహిద్ ఇషాతీ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ హుస్సేన్ సాహెబ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి క్రికెట్ క్రీడాకారులకు క్రీడా అభిమానులకు ఈ టోర్నమెంట్ లో హాజరు కావాలని కోరారు.ఈ టోర్నమెంట్ లో ప్రాతినిధ్యం వహించేందుకు గాను ఎంట్రీలు పంపవలసిన ఆఖరి తేదీ ఏప్రిల్ 3 కాగా అదే రోజు సాయంత్రం 6 గంటల లోపు ఎంట్రీ ఫీజు రూ. 1000 చెల్లించి నమోదు చేసుకోవాలని వారు సూచించారు. టోర్నమెంట్ లో విజేతలకు మొదటి బహుమానంగా రూ.75 వేలు రన్నరప్ కు రూ.50 వేలు ఇవ్వడంతో పాటు సెమీ ఫైనల్ కు చేరుకునే ప్రతీ జట్టుకు రూ.10వేలు బహుమతిగా అందజేయడం జరుగుతుందని వెల్లడించారు. ఆత్మ కమిటీ డైరెక్టర్ (మీనవోలు) స్థల దాత పిల్లిబోస్ కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు ప్రకటిస్తూ రిజిస్ట్రేషన్ సమయంలో పూర్తి నిబంధనల గురించి వివరిస్తామని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు సెల్: 991294641, 9063531748, 9010828776, 7995945346 నంబర్లకు సంప్రదించాలని సూచించారు.

## కౌశిక్ రెడ్డి వ్యవహారం ఎథిక్స్ కమిటీకి సిఫారసు.. కఠిన చర్యలు తీసుకోవాలన్న రేవంత్ రెడ్డి



తెలంగాణ అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పి. కౌశిక్ రెడ్డి వ్యవహారం తీవ్ర దుమారం రేపింది. సీనియర్ సభ్యుడు, దళిత నేత కడియం శ్రీహరి పట్ల ఆయన అనుచితంగా ప్రవర్తించారన్న ఆరోపణలపై ఈ అంశాన్ని ఎథిక్స్ కమిటీకి రిఫర్ చేస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆదివారం ప్రకటించారు. అంతకుముందు, శాసనసభా వ్యవహారాల మంత్రి డి. శ్రీధర్ బాబు ఈ మేరకు సభలో ఒక తీర్మానం ప్రవేశపెట్టగా, మూజువాణి ఓటుతో ఆమోదం పొందింది. కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలు, ఆయన బాడీ లాంగ్వేజ్ ఒక సీనియర్ దళిత నేతను అవమానించేలా ఉన్నాయని అధికార కాంగ్రెస్ సభ్యులు ఆరోపించారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. కడియం శ్రీహరి.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో సమానమైన స్థాయి ఉన్న నేత అని, అలాంటి వ్యక్తిని సభలో అవమానించడం సరికాదని అన్నారు. ఈ విషయాన్ని ఎథిక్స్ కమిటీకి పంపి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కేసీఆర్‌పై సీఎం రేవంత్ తీవ్ర విమర్శలు చేశారు. కేసీఆర్ ఒక దళిత వ్యతిరేకి అని, దళితుడిని సీఎం చేస్తానని మాట తప్పారని ఆరోపించారు. దళిత స్పీకర్‌ను ఎదుర్కోలేకే కేసీఆర్ సభకు రావడం లేదని, గతంలో డిప్యూటీ సీఎం పదవిని రద్దు చేసి దళిత సమాజాన్ని అవమానించారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం భట్టి విక్రమార్కకు డిప్యూటీ సీఎం పదవితో పాటు అనేక మంది దళిత నేతలకు కీలక పదవులు ఇచ్చిందని గుర్తుచేశారు. అయితే, ఈ చర్యను బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఖండించారు. ఇదంతా కాంగ్రెస్ ప్రభుత్వ డైవర్షన్ పాలిటిక్స్ అని ఆయన ఆరోపించారు. కడియం శ్రీహరి ఏ పార్టీకి చెందినవారో చెప్పాలని మాత్రమే కౌశిక్ రెడ్డి అడిగారని, రెవెన్యూ మంత్రిపై ఉన్న అవినీతి ఆరోపణల నుంచి దృష్టి మరల్చేందుకే ప్రభుత్వం ఇలా చేస్తోందని అన్నారు. కాగా, 2024లో బీఆర్ఎస్ తరఫున గెలిచి కాంగ్రెస్‌కు దగ్గరైన 10 మంది ఎమ్మెల్యేలలో కడియం శ్రీహరి ఒకరు కావడం గమనార్హం.

## తిరుమలలో శ్రీవారి సర్వదర్శనానికి 8 గంటల సమయం



తిరుమల శ్రీవారి దర్శనానికి నిన్న భక్తులు పోటెత్తారు. వారాంతం కావడంతో కొండపై భక్తుల రద్దీ అధికంగా ఉంది. శనివారం (మార్చి 28) ఒక్కరోజే 82,040 మంది భక్తులు శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నట్లు అధికారులు తెలిపారు. భక్తులు భక్తిశ్రద్ధలతో సమర్పించిన కానుకల ద్వారా శ్రీవారి హుండీ ఆదాయం రూ. 3.18 కోట్లుగా నమోదైంది. అలాగే, 31,606 మంది భక్తులు స్వామివారికి తలనీలాలు సమర్పించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. ప్రస్తుతం వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని 26 కంపార్ట్‌మెంట్లు పూర్తిగా నిండిపోయాయి. సర్వదర్శనం టోకెన్లు లేని భక్తులకు స్వామివారి దర్శనానికి సుమారు 8 గంటల సమయం పడుతుందని అంచనా.